క్లుప్తంగా

శరన్నవరాత్రులకు రాట ముహూర్తం



రాట ముహూర్తం చేస్తున్న ఈఓ చింతపల్లి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు

బోట్‌క్లబ్: వచ్చే నెలలో జరగనున్న శరన్నవ రాత్రి ఉత్సవాలకు భక్తులకు ఎటువంటి ఇబ్బం దుల్లేకుండా చర్యలు తీసుకుంటున్నట్టు బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ఈఓ చింతపల్లి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక సూర్యారావుపేటలోని బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో అక్టోబర్ 3 నుంచి 12 వరకు జరిగే శరన్నవరాత్ర ఉత్సవాల సందర్భంగా ఆది వారం ఆలయంలో పందిరిరాట ముహూర్తం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సదు పాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న సభ్యులు

బోట్‌క్లబ్: నిత్య పూజ్యనీయులు ఉపాధ్యా యులని రోటరీ క్లబ్ కాకినాడ గోల్డెన్ జూబ్లీ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. స్థానిక రోటరీ హాల్‌లో ఆదివారం క్లబ్ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులను సత్కరించారు. సత్కారం పొందిన వారిలో కాకినాడ, పరిసర ప్రాంతాల ఉత్తమ ఉపాధ్యాయులు షణ్ముఖరాజు, విజయ దుర్గ, సుసత్యరేఖ, సీతాదేవి, శ్రీనివాసరెడ్డి, త్రిమూర్తులు, వేంకటేశ్వరావు, కృష్ణమోహన్, పద్మజ, సీతారత్నం ఉన్నారు. వీరిని రోటరీ అసిస్టెంట్ గవర్నర్ తుమ్మలపల్లి వెంకట సత్య నాగేంద్ర, క్లబ్ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో సత్కరించి, జ్ఞాపికలు అందించారు.

నేత్రదానంతో మరొకరికి కంటిచూపు



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ అడ్డాల

కాకినాడ రూరల్: నేత్రదానంతో మరొకరికి కం టిచూపు ప్రసాదించవచ్చని నగర ప్రముఖులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ అన్నారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను పురస్కరిం చుకుని అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక రమణయ్యపేటలో ఆదివారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ మరణానంతరం చేయగలిగేది నేత్రాలతో మరొకరికి జీవితంలో వెలుగు నింపడమేన న్నారు. ఏటా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు జరిపే ఈ కార్యక్రమంలో ప్రజలను చైత న్యవంతులను చేయడమే లక్ష్యమన్నారు. కార్య క్రమంలో సంస్థ ప్రతినిధులు అడబాల రత్న ప్రసాద్, డాక్టరు కొత్త కీర్తి, డాక్టరు కె.వెంకటర మణ, డాక్టరు శిరీష, నిమ్మకాయల వెంకటేశ్వర రావు, చింతపలి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహం సైజును బట్టి చలానాలు సిగ్గుచేటు

బోట్‌క్లబ్: పందిళ్లలో ఏర్పాటు చేసే వినాయక విగ్రహాల సైజును బట్టి చలానా వసూలు చేయటం సిగ్గుచేటని వినాయక ఉత్సవ సమితి సభ్యులు అన్నారు. ఈ మేరకు రాష్ట్ర హోం మం త్రికి సమితి నేతలు ఎనిమిరెడ్డి మాలకొం డయ్య, దూసర్లపూడి రమణరాజు, దువ్వూరి సుబ్రహ్మణ్యం ఆదివారం లేఖ పంపినట్టు ఓ ప్రకటనలో తెలిపారు. అనేక కష్టాలను ఓర్చి ప్రజలు భక్తిశ్రద్ధలతో పండగ చేసుకుంటున్న వేళ, పందిళ్లలో విగ్రహాల సైజును బట్టి చలానా వసూలు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం బాధాక రమన్నారు. తెలంగాణ ప్రభుత్వం వినాయక పందిళ్లకు ఉచిత విద్యుత్తును అందిస్తుండగా, ఇక్కడ విగ్రహాల సైజును బట్టి ఫీజు వసూలు చేయటాన్ని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నార న్నారు. ప్రభుత్వం ఖజానా నింపుకోవడానికి అనుసరించాల్సిన మార్గం ఇది కాదన్నారు. ఈ విధానాన్ని ఉపసంహరించుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు కలెక్టరేట్‌కు డిప్యూటీ సీఎం


కాకినాడ సిటీ: డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌క ల్యాణ్ సోమవారం కాకినాడ కలెక్టరేట్‌కు వస్తు న్నారు. ఉదయం 11.20 నుంచి కలెక్టరేట్‌లో అధి కారులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు.

గణేశ సాహిత్య ఆరాధన

బోట్‌క్లబ్: సనాతన ధర్మ పరిరక్షణ అందరి బాధ్యత అని రిటైర్డు బ్యాంకు ఉన్నతాధికారి బులుసు ఉదయభాస్కర్ అన్నారు. శ్రీవేణుగో పాల సంస్కృత ప్రచార సభ ఆదివారం ఏర్పాటు చేసిన గణేశ సాహిత్య ఆరాధనలో ఆయన మాట్లాడారు. గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ తెలుగు విభాగాధిపతి గంటి బాలాత్రి పుర సుందరిరాణి, సంస్థ ఉపాధ్యక్షుడు సరిపెల్ల శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జయహో.. గణేశ్ మహరాజ్

- వాడవాడలా పూజలందుకున్న గణనాథుడు
- వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన వినాయకుడు
- నగరమంతా చవితి సందడి



కాకినాడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఆరడుగుల మట్టి త్రిముఖ వినాయకుడు



భోగి గణపతి పీఠంలో కాంస్య భోగిగణపతి



కాకినాడ రూరల్ ఏపీఎస్పీ ఎదురుగా ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో..



కాకినాడ రూరల్ వాకలపూడి సంతోష్‌నగర్ వద్ద ఆదివారం గణపతికి చేస్తున్న ప్రత్యేక పూజలు

బోట్‌క్లబ్: చవితి ఉత్సవాలు సందర్భంగా ఆది దేవుడు గణనాథుడికి నగర ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగరంలో వాడవాడలా మంట పాలు ఏర్పాటు చేసి, వివిధ రూపాల్లో ఉన్న గణ నాథుడిని నెలకొల్పారు. ఏ వీధిలో చూసినా సందడి కనిపించింది. పలు ప్రాంతాల్లో పర్యావరణ హితమైన ప్లాస్టిక్, ప్లాస్టరాఫ్ పారిస్ రహిత వినా యక విగ్రహాలు ఏర్పాటు చేశారు. మట్టి విగ్ర హాలతో పాటు, వినూత్నంగా పంచదార, ధాన్యం తో రూపొందించిన విగ్రహాలు ఆకట్టుకున్నాయి. స్థానిక దిగుమర్తి వారి వీధిలో ధాన్యంతో విగ్రహాన్ని తయారు చేసి, ప్రత్యేక పూజలు చేశారు. దీనిని దర్శించడానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. మాజీ కార్పొరేటర్ రాగిరెడ్డి అరుణ్‌కుమార్ భక్తు లకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక భోగి గణపతి పీఠంలో వినాయకుడికి కాంస్య కవచధారణ చేశారు. స్వామివారికి తులసి దళాలతో వినాయక వ్రత పూజను నిర్వహించారు. పీఠం వ్యవస్థాపకులు దూసర్లపూడి రమణరాజుతో పాటు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక జగన్నాథపురం నేతా జీపార్కులో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వ ర్యంలో 1,200 కేజీల పంచదారతో 15 అడుగుల గణపతి విగ్రహాన్ని చీరాలకు చెందిన కళాకారుల ఆధ్వర్యంలో రూపొందించారు. దీనిని తిలకించేం దుకు భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక దేవ దాయ శాఖ డీసీ కార్యాలయ ఆవరణలో ఉన్న వినా యకుడి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీ పంలోని హరీష్ స్పోర్ట్స్ వద్ద మట్టితో తయారుచేసిన ఆరడుగుల త్రిముఖ వినాయకుడిని దర్శించుకొనేం దుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తు లకు అసౌకర్యం కలగకుండా తలాటం హరీష్ ఏర్పాట్లు చేశారు. స్థానిక విద్యుత్‌నగర్ వినాయకుడి ఆలయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఎల్‌బీనగర్ వినా యకుడి ఆలయం, స్థానిక గాంధీనగర్‌లోని మంట పంలో వినాయకుడి ఆలయంతో పాటు, రైతు బజా ర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి ఆలయంలోను భక్తులు విశేష పూజలు నిర్వహించారు. స్థానిక భాను గుడి భానులింగేశ్వర స్వామి ఆలయంలోని వినాయ కుడికి, స్థానిక సాలిపేటలోని వినాయకుని ఆలయం లో భక్తులు విశేష పూజలు జరిపించారు. ఇంకా నగ రంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొల్పిన మంటపాల్లో భక్తులు పూజలు నిర్వహించారు.

భక్తి ప్రపత్తులతో పూజలు

కాకినాడ రూరల్: నియోజకవర్గ ప్రజలు గణనాథు డికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ప్రతి ఇం టా వేకువజామునే చవితి వేడుకలు జరిగాయి. మంటపాల్లో ముహూర్తం ప్రకారం ఉదయం పది తర్వాత విగ్రహాలకు పూజలు ప్రారంభించారు. కాకి నాడ రూరల్, అర్బన్‌లోని రూరల్ నియోజకవర్గ డివిజన్లతో పాటు, కరప మండలంలోని వినాయక చవితి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొమ్మిది రోజుల పాటు జరగనున్న వేడుకలకు వర్షం ఆటంకంగా మారింది. చాలామంది ఆది వారం ఇళ్లకే పరిమితమవ్వడంతో, మంటపాల వద్ద సందడి కనిపించలేదు.

ఘనంగా వినాయక ఉత్సవాలు

కాకినాడ సిటీ: తూరంగి, కొవ్వూరుల్లో వినాయక చవితి ఉత్సవాలను గ్రామస్తులు, యువజన సం ఘాల ప్రతినిధులు పెద్దఎత్తున చేపట్టారు. భారీ విగ్రహాలను పోటాపోటీగా పందిళ్లలో నిలిపారు. జగన్నాథపురం నేతాజీ పార్కు ఆవరణలో పంచ దారతో 15 అడుగుల వినాయక విగ్రహాన్ని విశాఖ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో చీరాలకు చెందిన ఏడు గురు కళాకారులు వారం రోజుల పాటు శ్రమించి తయారు చేశారు. రూ.1.20 లక్షలు వెచ్చించి, 1,200 కిలోల పంచదారను ఉపయోగించారు. తూరంగిలోని పగడాలపేట, శివకృష్ణకాలనీ, రాఘ వేంద్రపురం, ఏఎస్ఆర్‌కాలనీ, డ్రైవర్స్‌కాలనీ, గణ పతినగర్, రాజుల తూరంగి, వెలమల తూరంగి, రవీంద్రనగర్, సూర్యనగర్, అన్నమ ఘాటీ సెం టర్, చార్టీస్, జె.రామారావుపేట, ఏటిమొగ, ముత్తానగర్, మహాలక్ష్మినగర్ తదితర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి, పూజలు నిర్వహిస్తున్నారు.

సీఐగా రామారావు బాధ్యతల స్వీకరణ

కాకినాడ క్రైం: కాకినాడ ట్రాఫిక్ టూ సీఐగా ఎస్. రామారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎటపాక సీఐగా చేసిన ఆయన వీఆర్‌కు వెళ్లి, సాధారణ బదిలీల్లో భాగంగా కాకినాడ ట్రాఫిక్-2కి వచ్చారు. సీఐ హోదాలో రైల్వే పోలీ స్‌గా పనిచేశారు. ఎస్సైగా కాకినాడ ఇంద్రపాలెం, కరప, రంగంపేట పీఎస్‌ల్లో పనిచేశారు.

ఫిజియోథెరపిస్టులకు సన్మానం



సన్మానం అందుకుంటున్న వైద్యులు

కాకినాడ రూరల్: ప్రపంచ ఫిజియోథెరపీ దినో త్సవం సందర్భంగా అడబాల ట్రస్ట్ ఆధ్వర్యం లో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ కొత్త కీర్తి, డాక్టర్ వెం కటరమణను ఆదివారం ఘనంగా సన్మానిం చారు. రమణయ్యపేటలో జరిగిన ఈ కార్యక్ర మంలో సన్మాన గ్రహీతలు కీర్తి, వెంకటరమణ మాట్లాడుతూ, మందులు ప్రమేయం లేని శారీ రక చికిత్స ఫిజియోథెరపీ అన్నారు. గాయం లేదా వ్యాధి కారణంగా శారీరక రుగ్మతలను మందుల ప్రమేయం లేకుండా నయం చేయవ చ్చన్నారు. కార్యక్రమంలో అడబాల రత్నప్ర సాద్, డాక్టరు అడ్డాల సత్యనారాయణ, చింత పల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

సామర్లకోట: సుస్థిరాభివృద్ధి లక్ష్యాల శిక్షణలో భాగంగా స్థానిక విస్తరణ శిక్షణా కేంద్రం(ఈ టీసీ)లో సోమవారం నుంచి మూడు రోజుల పాటు 'ఆరోగ్యకరమైన గ్రామం' అనే అంశంపై శిక్షణ ఉంటుందని ఈటీసీ మేనేజర్ పి.శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ, ఇప్పటి వరకు ఆరు అంశాలపై శిక్షణ పూర్తి చేశారన్నారు. మూడు అంశాలపై శిక్షణ పూర్తి చేయాల్సి ఉన్నదని చెప్పారు.

మార్షల్ ఆర్ట్స్‌తో మహిళలకు రక్షణ



తైక్వాండో పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు



విజేతలతో డీఎస్‌డీఓ శ్రీనివాస్‌కుమార్

ఉత్సాహంగా జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): ప్రస్తుత కాలం లో మహిళలపై జరుగుతున్న దాడులను తిప్పికొట్ట డానికి మార్షల్ ఆర్ట్స్ ఎంతగానో దోహదపడతాయని జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శి ఎల్ జార్జి అన్నారు. జిల్లా తైక్వాండో సంఘం ఆధ్వర్యంలో ఆది వారం డీఎస్ఏలో జిల్లా స్థాయి తైక్వాండో పోటీలు జరిగాయి. కార్యక్రమంలో గౌరవ అతిథి జార్జి మాట్లా డుతూ తైక్వాండో వంటి క్రీడలు ఆత్మ రక్షణకు ఉప యోగ పడతాయన్నారు. ఆయనతో పాటు ముఖ్యఅ తిథి నగర ప్రముఖుడు వనమాడి మోహన్‌వర్మ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా తైక్వాండో సంఘ అధ్యక్షుడు రాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ, సబ్ జూని యర్స్, జూనియర్స్, క్యాడెట్ విభాగంలో నిర్వహి స్తున్న ఈ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో 200 మంది హాజరయ్యారన్నారు. అనం తరం అతిథులు పోటీలు లాంఛనంగా ప్రారంభిం చారు. సంఘ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ కుమార్, శాప్ కోచ్ సత్య నారాయణ, కోశాధికారి సతీష్, డీఎస్ఏ తైక్వాండో కోచ్ తరుణ్, జిల్లా రగ్బీ సంఘ కార్యదర్శి లక్ష్మణ్, జాతీయ స్థాయి రిఫరీలు సతీష్, పరమేశ్వరి, లోకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ బహుమతులు అందజేశారు.

స్పర్జన్‌రాజు సేవలు చిరస్మరణీయం

బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతీ ప్రదానం



బాలుర విజేతలకు బహుమతులు అందిస్తున్న శేషారెడ్డి తదితరులు

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): రంగరాయ వైద్య కళాశాల దివంగత వ్యాయామ అధ్యాపకుడు డాక్టర్ కె.స్పర్జన్‌రాజు సేవలు చిరస్మరణీయమని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి అన్నారు. వైఎంసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ స్పర్జన్‌రాజు స్మారక బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం వైఎంసీఏ కాకినాడ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రామారావుపేటలోని సిటీ ట్యాబర్నికల్ చర్చిలో ఘనంగా నిర్వహించారు. వైఎం సీఏ కాకినాడ అధ్యక్షుడు డాక్టర్ పీఎం హెన్రీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా శేషారెడ్డి, గౌరవ అతిథిగా ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు. శేషారెడ్డి మాట్లా డుతూ, స్పర్జన్ రాజు స్నేహశీలి, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని కొనియాడారు. డాక్టర్ జేమ్స్ స్టీఫెన్ మాట్లా డుతూ, యువత తమ సామర్థ్యాన్ని సరైన రీతిలో వినియోగించుకోవాలన్నారు. అనంతరం బ్యాడ్మిం టన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. వైఎంసీఏ కాకినాడ కార్యదర్శి, నేషనల్ బోర్డు మెం బరు డాక్టర్ జీజేవీకే గాంధీ కార్యక్రమాన్ని పర్యవేక్షిం చారు. కార్యక్రమంలో స్పర్జన్‌రాజు సతీమణి విజయ లక్ష్మి, బోర్డు మెంబర్లు ఎస్తేరు రాణి, ఎంపీపీ విజ యకుమార్, రవికిరణ్, చప్పిడి శామ్యూల్ విక్టర్, జి.మోజెస్ బెన్ని, మీకా ఏసుదాస్ పాల్గొన్నారు.

విజేతల వివరాలు

బాలికల జూనియర్స్ సింగిల్స్‌లో యాతం ప్రదీప్తి, డబుల్స్‌లో శీలి షర్మిల-ఎ.జ్యోతి, సీనియర్స్ బాలికల విభాగంలో సింగిల్స్‌లో ఎస్.మహిమ, డబుల్స్‌లో టి.శివనాగజ్యోతి-జి.లక్ష్మీభవానీ విజయం సాధించారు. బాలుర జూనియర్స్ విభా గంలో స్టీఫెన్ శ్రీచక్ర, జూనియర్స్ డబుల్స్‌లో జాన్ ప్రసాద్-పి.రమిత్ గెలుపొందారు.

నేత్రదానంపై విస్తృత అవగాహన చేపట్టాలి



నేత్రదానంపై ప్రతిజ్ఞ చేస్తున్న ట్రస్టీలు, క్లబ్ సభ్యులు

బాలాజీచెరువు: కేవలం వారోత్సవాల్లో మాత్రమే కాకుండా, నేత్రదానంపై ఏడాది పొడవున అవగా హన కల్పించాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఈవీవీ ఈశ్వర్‌కుమార్ అన్నారు. జిల్లా అంధత్వ రహిత నివారణ సంస్థ, బాదం బాలకృష్ణ ఐ-బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ఆదివారం లయన్స్ హాల్లో ముగిశాయి. ఈ సందర్భంగా ఈశ్వర్ కుమార్ మాట్లాడుతూ, నేత్రదానంపై ఈ ఏడాది విస్తృత ప్రచారం చేయడం సంతోషదాయకమ న్నారు. లయన్స్ జిల్లా పూర్వ గవర్నర్ డాక్టర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ, నేటికీ అంధు లకు చూపులేక చీకటిలో మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేత్రదానంపై మరింత అవగాహన పెంచి, అంధులకు వెలుగులు ప్రసాదించాలని ఐ-బ్యాంక్ స్థాపించామన్నారు. ఇప్పటి వరకూ 7,076 కార్నియాలు సేకరించి, ఉపయోగిం చామని వివరించారు. అనంతరం ఐ-బ్యాంక్ ట్రస్టీలు, క్లబ్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్ర మంలో డాక్టర్ పీవీ ప్రసాద్, కోశాధికారి దాసరి సాయికృష్ణ, ట్రస్టీ పైడా సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేప చెట్టుకు పునరుజ్జీవం



వేప చెట్టును నాటుతున్న సిబ్బంది

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): జేఎన్‌టీయూ కేలో దాదాపు 40 ఏళ్లున్న వేప చెట్టు భారీ వర్షాలకు నేలకొరిగింది. ఆ చెట్టుకు అధికారులు పునరుజ్జీవం కల్పించారు. వర్సిటీ ఇన్‌చార్జి వీసీ కేవీఎస్‌జీ మురళీకృష్ణ సూచనలతో వన్‌స్టెప్ టువార్డ్స్ సొసైటీ ఆ వృక్షాన్ని వర్సిటీ పరీక్షల విభాగం వద్ద పునః ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ సం దర్భంగా వీసీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఒక వృ క్షానికి ప్రాణం పోస్తే, ఎన్నో తరాలకు నీడనిస్తుం దని చెప్పారు. దీనికి సహకరించిన సొసైటీ ప్రతి నిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెక్టార్ కేవీ రమణ, రిజిస్ట్రార్ రవీంద్ర, చీఫ్ ఇంజినీర్ శ్రీనివాసులు, ఏఈలు సన్నీ ఫ్రాన్సిస్, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

మళ్లీ తుపాను భయం

- రోజంతా వర్షంతో అవస్థలు
- స్తంభించిన జన జీవనం



కాకినాడ రూరల్ రమణయ్యపేట మార్కెట్ ప్రాంతం

కాకినాడ రూరల్: తుపాను ప్రభావంతో ఆదివారం రోజంతా వర్షం పడింది. వాతావరణ శాఖ హెచ్చరికల నడుమ ప్రజలు వర్షాలకు భయాందో ళన చెందున్నారు. ఎడతెరిపి లేకుండా పడుతున్న వర్షానికి పల్లపు ప్రాంతాలు జలమయమవ్వగా, రోడ్లపై నీరు నిలిచిపోయింది. ఇటీవల వర్షాలకు ఇంకా తేరుకోని వరిచేలు.. ఇప్పుడు మరో తుపాను కారణంగా పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు ఎక్కు వైతే ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే నీటితో చేలు దెబ్బతింటాయని చెబుతున్నారు. రైతులు అప్రమ త్తంగా ఉండి. మడుల్లో నీరు ఎక్కువగా ఉండకుం డా చూసుకోవాలని వ్యవసాయాధికారి చీకట్ల సత్య నారాయణ తెలిపారు.

సూపర్ శానిటేషన్

తుపాను కారణంగా వర్షాలకు గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సోమవారం నుంచి పది రోజుల పాటు సూపర్ శానిటేషన్ చేపట్టాలని పం చాయతీ కార్యదర్శులను ఆదేశించినట్టు ఎంపీడీఓ కర్రే స్వప్న తెలిపారు. ఓహెచ్‌ఆర్ ట్యాంకులు, జీఎ ల్‌ఆర్ ట్యాంకులను శుభ్రం చేయాలని సూచిం చారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారన్నారు.

దాతలతో విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న దాతలు, విద్యార్థులు

కాకినాడ క్రైం: దాతలు, విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం శ్రీయువసేన స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో ఆదివారం స్థానిక రామారావుపేటలోని సుబ్బయ్య గ్రాండ్‌లో జరిగింది. 65 మంది విద్యా ర్థులు తమను చదివిస్తున్న సంస్థ వ్యవస్థాపకుడు సతీష్‌తో పాటు, దాతలను కలుసుకున్నారు. ఎటు వంటి సంబంధం లేని తమ కోసం తమ కష్టా ర్జితాన్ని ధారపోస్తున్న దాతల పెద్ద మనసుని చూసి విద్యార్థులు స్ఫూర్తి పొందారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తనయుడు తోట పృథ్వీ రాజ్, మహేంద్ర మిఠాయ్ వాలా అధినేత మహేం ద్రకుమార్, కొమ్మిశెట్టి మెడికల్ ఏజెన్సీస్ అధినేత హర్ష, సప్తగిరి హేచరీస్ అధినేత పెదబాబు, సోముప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీలు దం పతులు స్వాతిరాజ్‌కుమార్, సుబ్బయ్య హోటల్ అధినేత బాలాజీ దంపతులు, బాబు పెరల్స్ అధి నేత హరీష్ దంపతులు వాసిరెడ్డి సురేష్ తదిత రులు పాల్గొన్నారు.

మృతురాలి బంధువుల ఆందోళన

కాకినాడ రూరల్: యు.కొత్తపల్లి మండలానికి చెం దిన కాల చిన్నారి(21) కొద్ది రోజుల క్రితం మం డలంలోని గైగోలుపాడులో ఆమె పుట్టింటికి వచ్చిం ది. ఆదివారం ఉదయం అనారోగ్యంగా ఉండడం తో, వలసపాకలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిం ది. సాయంత్రం ఆమె బంధువులు విచారించగా, ఆమె బాగానే ఉన్నట్టు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. రాత్రయ్యే సరికి ఆమె మరణించడంతో, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆరో పిస్తూ, మృతురాలి బంధువులు ఆస్పత్రి వద్ద ఆం దోళన చేపట్టారు. విషయం తెలుసుకున్న సర్పవరం పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకుని వివరాలు సేక రిస్తున్నారు.

ఈ-క్రాప్ నమోదు చేయించాలి

పిఠాపురం: పంటలు సాగు చేస్తున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవా లని గొల్లప్రోలు మండల వ్యవసాయాధికారి సత్య నారాయణ కోరారు. ఆదివారం గొల్లప్రోలు మండ లంలోని పలు గ్రామాల్లో పొలాలను పరిశీలించి, ఈ-క్రాప్ నమోదు చేశారు. గడువు సమీపిస్తున్నం దున రైతులు ఆర్బీకేల వద్ద ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఇప్పటికే వ్యవసాయ సిబ్బంది ఆయా గ్రామాల్లో రైతులకు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. పంట నమోదు ఈ నెల 15 చివరి తేదీ కావడంతో, గొల్లప్రోలు మండలంలో ఈ-క్రాప్, ఈ-కేవైసీ విధిగా చేయించాలన్నారు. సార్వా సీజన్లో వేసిన పంట నీట మునిగినందున, వాటికి పంట నష్టం చేయాల్సి వస్తే, ఈ-క్రాప్ తప్ప నిసరిగా ఉండాలన్నారు. అప్పుడే పంట నష్టం, బీమా, బ్యాంకు రుణాలు వస్తాయన్నారు.